RNI: TELTEL12215

https://youtube.com/@PrabhathasuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు

జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

మణిపూర్ అల్లర్లలో మరణించిన

## 19మందికి సామూహిక ఖననం



**గువహటి- ప్రభాత సూర్యుడు:** మణిపూర్ జాతుల ఘర్షణల్లో మరణించిన 19మంది కుకి-జో బాధితులను సామూహికంగా ఖననం చేశారు. కాంగ్‌పోక్పి జిలాల్లో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు వందల సంఖ్యలో పాల్గొన్నారు. గిరిజన

మిగతా 2లో


RANGAREDDY, EDITION : 01, VOLUME :212 EDITOR: CHERUKU UPENDAR, DATE : SUNDAY 17 DECEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 212 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 17 డిసెంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## మళ్లీ కలవరపెడుతున్న కరోనా..!

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

కరోనా వైరస్ మరోసారి కలవర పెడుతోంది. సింగపూర్‌లో కొవిడ్ కేసులు 56వేల మార్క్‌ను దాటాయి. వారంలోనే కేసులు 75శాతం పెరిగాయి. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో డిసెంబర్ 19 నుంచి రోజువారీ కొవిడ్ అప్‌డేట్స్‌ను విడుదల చేయాలని సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో మాస్క్‌లు ధరించాలని సింగపూర్ ప్రభుత్వం ప్రజలకు సూచించింది. సాధారణ ప్రజలు సైతం మాస్క్‌లు ధరించాలని కోరింది. వృద్ధులున్న ఇండ్లలోనూ మాస్క్‌లు ధరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. సింగపూర్‌లో కరోనా



ఇన్‌ఫెక్షన్ కారణంగా ఆసుపత్రుల్లో

మిగతా 2లో

ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌కు

## రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌కు శనివారం రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని నరేంద్రమోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రక్షణ దళాలు ఆయనకు గౌరవ వందనం చేశాయి. హైతం బిన్ తారిక్ భారత్ మూడు రోజుల పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం ఢిల్లీకి చేరుకున్నారు. దీంతో నిన్న ఢిల్లీ విమానాశ్రయంలో కేంద్ర విదేశాంగ

మిగతా 2లో





20కి తెలంగాణ అసెంబ్లీ

## సమావేశాలు వాయిదా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 20వ తేదీకి వాయిదా పడ్డాయి. అంతకుముందు గవర్నర్ ప్రసంగానికి సభ్యులంతా ఆమోదం తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ మధ్య తీవ్ర వాదనలు జరిగాయి. బీఆర్ఎస్ వైఫల్యాలపై ముఖ్యమంత్రి విరుచుకుపడగా.. అటు ప్రతిపక్ష నేత కేటీఆర్ ధీటుగా సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విరుచుకుపడ్డారు. 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం తప్ప.. ఏముంది చెప్పుకోవడానికి అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విధ్వంసం, రాచరిక పోకడలు అవలంభించారని మండిపడ్డారు. ఇలా శనివారం అసెంబ్లీ హాట్ హాట్ గా కొనసాగింది.

## తెలంగాణ ప్రజలకు

# స్వేచ్ఛనిచ్చాం..!



### ప్రగతి భవన్ గడీలు బద్దలుకొట్టి, ఇనుప కంచెను తొలగించాం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

సోనియాగాంధీ దయ వల్లే తెలంగాణ వచ్చిందని ఇదే సభలో కేసీఆర్ అంగీకరించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా సీఎం సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రగతి భవన్ గడీలు బద్దలుకొట్టి, ఇనుప కంచెను తొలగించిన తర్వాత తెలంగాణ ప్రజలు తమ సమస్యలు చెప్పుకొనేందుకు భారీగా తరలివస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. "ఓటమి తర్వాతైనా బీఆర్ఎస్ లో మార్పు వస్తుందని ఆశించా. కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇప్పుడైనా శాసన సభలో ఇతరులకు అవకాశం ఇస్తారనుకున్నా. ఇప్పుడు కూడా ఒక కుటుంబ సభ్యులే మాట్లాడుతున్నారు. 'మా పార్టీ మా ఇష్టం' అనేది ఎక్కువ కాలం చెల్లదు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు అడుగుతాం.. కడుగుతామని శ్రీశ్రీ చెప్పారు. నిరంకుశత్వం ఎక్కువ కాలం ఉండదు. ప్రజలు నిటారుగా నిలబడి కుటుంబ పాలనకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు" ప్రజాభవన్‌కు ప్రజలు స్వేచ్ఛగా రావొచ్చు.. "ప్రగతి భవన్ గడీలను బద్దలుకొట్టి ప్రజలు తమ సమస్యలు విన్నవించేందుకు రావడం బీఆర్ఎస్ నేతలు సహించలేకపోతున్నారు. గతంలో ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీకి ప్రగతి భవన్‌లోకి ప్రవేశం లేదని హోంగార్డు వెనక్కి పంపారు. ఆనాటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ సీఎంను కలిసేందుకు ప్రగతి భవన్‌కు వెళ్తే.. అనుమతి లేదని పోలీసులు

మిగతా 2లో



సైనిక్ స్కూల్స్

## ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

దేశవ్యాప్తంగా సైనిక పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఇచ్చిన పరీక్ష తేదీని ఎన్టీఏ మార్చింది. వచ్చే విద్యా సంవత్సరం (2024-25)లో ఆరు, తొమ్మిది తరగతుల్లో ప్రవేశాలకు ఆలిండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామ్ దరఖాస్తులకు గడువు శనివారంతో ముగియనుండగా %ూ% ఆ గడువును పొడిగించింది. గతంలో డిసెంబర్ 16 వరకు దరఖాస్తులకు గడువు ఉండగా.. దాన్ని డిసెంబర్ 20 వరకు ఎన్టీఏ పెంచింది. అలాగే, ఈ పరీక్ష తేదీని జనవరి 21 నుంచి జనవరి 28(ఆదివారం)కి మార్పు చేసింది. పరీక్ష ఫీజును డిసెంబర్ 20 వ తేదీ రాత్రి 11.50 గంటల వరకు చెల్లించవచ్చని తెలిపారు. దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే డిసెంబర్ 22 నుంచి 24వ తేదీ వరకు సవరించుకొనేందుకు అవకాశం కల్పించారు. పూర్తి సమాచారం కోసం https://exams.nta.ac.in/AISSEE/ లో తెలుసుకోవచ్చు.



## నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణం

### పార్లమెంటులో భద్రతా వైఫల్యంపై రాహుల్

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

పార్లమెంటులో చోటుచేసుకున్న పరిణామాలు, భద్రతా వైఫల్యంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. ఈ వైఫల్యానికి నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణమని మండిపడ్డారు. 'లోక్‌సభలో భద్రతా లోపం కన్పించింది. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా దేశంలో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరిగాయి. సభలో చోటుచేసుకున్న పరిణామాలకు ఇవే కారణం' అని ఆయన చెప్పారు. రాహుల్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ 'ఉద్యోగాలు ఎక్కడున్నాయి? దేశంలో యువత తీవ్ర నిరాశానిస్పృహలకు లోనయ్యారు. మనం ఈ విషయంపై దృష్టి కేంద్రీకరించాలి. యువతకు ఉద్యోగాలు కల్పించాలి. పార్లమెంటులో జరిగింది కచ్చితంగా భద్రతా వైఫల్యమే. జరిగిన ఘటన అవాంఛనీయమే. కానీ, దీని వెనుక ఉన్న కారణం దేశం ఎదుర్కొంటున్న ప్రధాన

మిగతా 2లో

# నిరుద్యోగం, ద్రవ్యోల్బణమే కారణం

(మొదటి పేజీ తరువాయి)

సమస్య నిరుద్యోగం' అని తెలిపారు. అయితే రాహుల్ విమర్శలను బీజేపీ తోసిపుచ్చింది. దేశంలో నిరుద్యోగం కేవలం 3.2% మాత్రమేనని, ఆరు సంవత్సరాలలో ఇది అత్యంత కనిష్టమని తెలిపింది. పార్లమెంటులో చొరబడిన నిందితులతో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సీపీఐ (ఎం)కు ఉన్న సంబంధంపై రాహుల్, ఇండియా కూటమి వివరణ ఇవ్వాలని బీజేపీ ఐటీ విభాగం అధిపతి అమిత్ మాల్వియా డిమాండ్ చేశారు. చొరబాటుదారులకు న్యాయ సహాయం అందించేందుకు ముందుకు వచ్చిన అసిమ్ సరోడ్ భారత్ జోడో యాత్రలో రాహుల్‌తో కలిసి నడిచారని చెప్పారు. సరోడ్‌తో ఉన్న సంబంధమేమిటో రాహుల్ చెప్పాలని సూచించారు.

# మళ్లీ కలవరపెడుతున్న కరోనా..!

(మొదటి పేజీ తరువాయి)

చేరుతున్న వారి సంఖ్య రోజుకు సగటున 225-350 వరకు ఉంటుంది. ఇన్ఫెక్షన్ కారణంగా ఐసీయూలో చేరిన రోగుల రోజువారీ సగటు 4-9గా ఉన్నది. అయితే, వైరస్ చాలా మందిలో కరోనా జేఎన్.1 బారినపడ్డట్టు తెలుస్తున్నది. ఇప్పటి వరకు జరిగిన అధ్యయనాల్లో ఈ వేరియంట్ ఎక్కువగా వేగంగా వ్యాపించదని తేలింది. మరోవైపు భారత్‌లోనూ కరోనా కేసులు పెరిగాయి. ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన పని లేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. శుక్రవారం దేశంలో 312 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. ఇందులో కేరళలోనే 280 కేసులు రికార్డయ్యాయి. వ్యాధి సోకిన రోగుల్లో లక్షణాలు తీవ్రంగా లేవని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# మణిపూర్ అల్లర్లలో మరణించిన 19మందికి సామూహిక ఖనన

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యతా కమిటీ ఈ సామూహిక ఖనన కార్యక్రమం నిర్వహించింది. మేలో ఘర్షణల్లో మరణించిన 60 మందిలో 19మంది మృతదేహాలను ఇంఫాల్‌లోని రెండు మార్చురీల నుండి తీసుకురాగా, మిగిలిన 41 మృతదేహాలను చురాచంద్‌పూర్ జిల్లాకు తరలించనున్నారు. వచ్చేవారం అంతిమ వీడ్కోలు నిర్వహించనున్నారు. ఈ ఘర్షణల్లో మరణించిన వారి అంత్యక్రియలను గౌరవంగా, మర్యాదగా పూర్తి చేయాల్సిందిగా సుప్రీం కోర్టు మణిపూర్ ప్రభుత్వాన్ని ఆదేశించిన సంగతి తెలిసిందే.

### ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌కు

# రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

శాఖ సహాయ మంత్రి వి. మురళీధరన్ ఆయనను స్వాగతించారు. తారిక్ మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండోరోజు శనివారం ఆయన రాష్ట్రపతి భవన్ చేరుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయనకు లాంఛనప్రాయ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ మాట్లాడుతూ.. 'ఒమన్ సుల్తాన్ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహం, సహకారాన్ని మరింత పెంచుతుంది' అని ఆయన అన్నారు. తారిక్ పర్యటన వల్ల ఒమన్, భారత్ దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది అని ఈమేరకు బాగ్చీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే న్యూఢిల్లీ, మస్కట్‌ల మధ్య దైత్య సంబంధాలలో సుల్తాన్ భారత్ పర్యటన ఓ మైలురాయిని సూచిస్తుంది అని విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్‌కి తొలి భారత్ పర్యటన. భారత్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు ఆయన భారత్‌కు వచ్చారు. కాగా, ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్ శుక్రవారం దేశ రాజధానిలోని నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడ్రన్ ఆర్ట్‌ను సందర్శించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని మోడీతో సమావేశమయ్యారు. ఒమన్, భారత్ దేశాలు ప్రజల మధ్య దాదాపు ఐదు వేల సంవత్సరాల క్రితం నుంచే సత్సంబంధాలున్నాయి. ఇరు దేశాల మధ్య సాంస్కృతిక, ఆర్థిక సంబంధాల్లో దీర్ఘకాలిక సంబంధాలున్నాయి. 1955లో ఈ రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలేర్పడ్డాయి. 2008లో వ్యూహాత్మక భాగస్వామ్య దేశాలుగా మారాయి.



# తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛనిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

వెనక్కి పంపించారు. సీఎంను కలిసేందుకు వెళ్లిన ప్రజాగాయకుడు గద్దర్‌ను కూడా అదే విధంగా అవమానించారు. గంటల కొద్దీ ఆయన్ను ప్రగతిభవన్ గేటు వద్ద నిలబెట్టారు. ఈ ఘటనలన్నీ తెలంగాణ ప్రజలు గమనించారు. భారాస హయాంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులు, గద్దరన్నకు అవకాశం లేకుండా చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించి.. ప్రజలకు స్వేచ్ఛ కల్పించాం. ప్రజలు స్వేచ్ఛగా వచ్చి ఎవరైనా తమ సమస్యలు చెబితే వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది" ఇద్దరు ఎమ్మెల్యేల సభ్యత్వాలను రద్దు చేశారు.. "కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ నిరసన తెలిపినందుకు వారి శాసనసభ సభ్యత్వాలు రద్దు చేసిన చరిత్రను ప్రజలు మర్చిపోలేదు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజే మంత్రివర్గ సమావేశం నిర్వహించి ఆరు గ్యారంటీలకు ఆమోదం తెలిపాం. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే కార్యాచరణ రూపొందిస్తున్నాం. అమరవీరుల కుటుంబీకులను ఎప్పుడైనా ప్రగతిభవన్‌కు పిలిచి గౌరవించారా? ఉద్యమంలో బిడ్డలను కోల్పోయిన కుటుంబాలను ఎప్పుడైనా ఆదుకున్నారా? పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయలేదు. తెలంగాణ కోసం ఉద్యోగం వదులుకున్న డీఎస్పీ నళినికి ఎందుకు న్యాయం చేయలేదు? కేసీఆర్.. తన కుటుంబంలోని కుమారుడు, కుమార్తె, బంధువులకు మాత్రం మంత్రి పదవులు ఇచ్చారు. ఉద్యమ పార్టీ అని పదేపదే చెప్పే బీఆర్ఎస్.. ధర్నాచౌక్ ఎత్తేసింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు మేం ధర్నాచౌక్‌ను పునరుద్ధరించి తెలంగాణ ప్రజలకు హక్కులు కల్పిస్తే అభినందించాల్సింది పోయి విమర్శిస్తున్నారు. కావాలనుకుంటే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు ధర్నాచౌక్‌లో ధర్నా చేసుకోవచ్చు".

పదేండ్లలో 8వేల మంది రైతుల ఆత్మహత్యలు..

"గత పదేండ్లలో తెలంగాణలో 8వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఎన్‌సీఆర్‌టీ నివేదిక చెబుతుంది. రైతు ప్రభుత్వం ఇదేనా ? రైతుల ఆదాయంలో తెలంగాణ 25వ స్థానంలో ఉంది. పంటల బీమా పథకం అమలు చేసి ఉంటే రైతు ఆత్మహత్యలు జరిగి ఉండేవి కాదు. రైతు బతికి ఉన్నప్పుడు పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వం.. రైతు చనిపోయిన తర్వాత రూ.5 లక్షలు ఇచ్చింది" అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**ఇదే వారికి శిక్ష**

"వరి వేస్తే.. ఉరే అని చెప్పిన కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌లో మాత్రం 150 ఎకరాల్లో వరి పండించారు. కేసీఆర్ తన వడ్లను క్వింటాకు రూ.4,250కి అమ్ముకున్నారు. దీనిపై విచారణకు సిద్ధమా? తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్ అనేది పచ్చి అబద్ధం. కోటి ఎకరాలకు కాల్వల ద్వారా నీరు ఇస్తే పంపుసెట్ల సంఖ్య ఇంకా ఎందుకు పెరిగింది? 2014లో పంపుసెట్ల సంఖ్య 19 లక్షలు ఉంటే ఇవాళ 29 లక్షలకు చేరింది. తెలంగాణ వచ్చాక కూడా కృష్ణా జలాలు ఎందుకు వినియోగించుకోలేకపోయాం? ప్రత్యేక తెలంగాణలో కూడా పాలమూరు, చేవెళ్ల ప్రాంతంపై వివక్ష కొనసాగింది. ప్రాణహిత %--% చేవెళ్ల ఎత్తిపోతల పథకాన్ని రద్దు చేసి ఈ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారు. మిడ్ మానేరు నిర్వాసితులకు ఇప్పటివరకు పరిహారం అందలేదు. వాళ్లు ఇప్పటికీ ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. ఇసుక దోపిడీని ప్రశ్నించిన నేరెళ్ల ప్రజలను కేసులు పెట్టి హింసించారు. దళితులను లాకప్‌లలో పెట్టి.. కరెంట్ షాక్ ఇచ్చి హింసించారు. భారాస సభ్యులను ఎవరినీ ఎట్టిపరిస్థితుల్లో సభ నుంచి బయటకు పంపించం. వారిని ఇక్కడే కూర్చోబెట్టి కఠోర నిజాలు వినిపిస్తాం. వారికి ఇదే శిక్ష" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.

**క్షమాపణ చెప్పాల్సిందే..**

"పదో తరగతి పరీక్షలు సరిగా నిర్వహించని వారు.. ఇంటర్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం సరిగా చేయలేక.. 25 మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వారు.. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టలేక ప్రశ్నపత్రాలు అమ్ముకున్నవారు వారు సిగ్గుతో తలదించుకొని.. తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందే. మేనేజ్‌మెంట్ కోటాలో పదవి పొందాలనుకుంటే కేటీఆర్‌కు నిరాశ ఎదురైంది. పదవి దక్కలేదనే నిరాశతోనే కేటీఆర్ అక్కసు వెళ్లగక్కుతున్నారు.

**డ్రగ్స్ విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించం..**

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం గంజాయి, డ్రగ్స్‌కు అడ్డాగా మారింది. డ్రగ్స్ ఘటనపై సిట్ వేయాలని నేనే పోరాటం చేశాను. డ్రగ్స్ కోరల్లో చిక్కుకున్న పంజాబ్ మాదిరే మన రాష్ట్రాన్ని తయారు చేశారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన న్యాబ్ కాగితాలకే పరిమితమైంది. డ్రగ్స్ నివారణకు 319 మంది సిబ్బంది కావాలంటే ఇవ్వలేదు. న్యాబ్ రూ.29 కోట్ల నిధులు కోరితే కూడా ఇవ్వలేదు. మా ప్రభుత్వం డ్రగ్స్‌ను అరికట్టేందుకు పటిష్ఠ ప్రణాళికతో వెళ్తోంది. డ్రగ్స్ విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు.. కఠినంగా శిక్షిస్తాం. రాష్ట్ర సరిహద్దుల్లోకి డ్రగ్స్, గంజాయి వస్తే ఊరుకోం. ఈ రాష్ట్రం ప్రపంచంతో పోటీ పడే విధంగా సంక్షేమ, అభివృద్ధి విషయంలో ముందుకు తీసుకెళ్తాం.. ప్రతిపక్షాలు సహకరించాలని కోరుతున్నా. మేం పాలకులం కాదు.. సేవకులం. నాలుగున్నర కోట్ల ప్రజలకు సేవ చేసేందుకే ఇక్కడికి వచ్చాం" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను ఈనెల 20కి వాయిదా వేస్తున్నట్టు సభాపతి ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

# కాళేశ్వరంపై సిట్టింగ్ జడ్జితో విచారణ


## మండలిలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, అవకతవకతలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై శనివారం శాసనమండలిలో జరిగిన చర్చకు ఆయన సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం పగిలిపోయిందని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఇసుక మీద బ్యారేజీ కట్టినట్టు ఎక్కడా లేదని తెలిపారు. నిర్మించిన మూడేండ్లకే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ఈ నేపథ్యంలో శాసనసభ సమావేశాల అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కాళేశ్వరం సందర్శనకు తీసుకెళ్లనున్నట్టు తెలిపారు. దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందిస్తూ.. ప్రభుత్వంలో ఉండి పదే పదే కాళేశ్వరంలో ఏదో జరిగినట్టు విమర్శించడమెందుకు?విచారణ జరిపించుకోవాలని సూచించారు. దీంతో రేవంత్ రెడ్డి ప్రతిస్పందిస్తూ%ా% కవిత మంచి సూచన చేశారు, ఇలాంటి సూచనలను స్వీకరిస్తామనీ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, దోషులను శిక్ష పడేలా చూస్తామని బదులిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ విధానపరంగా ఇబ్బంది ఉంటే మిగిలిన సభ్యులను తీసుకెళ్లి చూపిస్తామని తెలిపారు.

ప్రస్తుత శాసనమండలిని పాత అసెంబ్లీ భవనంలోకి మారుస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. శాసనసభ, శాసనమండలి ఒకే దగ్గర ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మండలిని పాత భవనంలోకి మార్చేందుకు నిర్ణయించి, ఆ మేరకు బడ్జెట్‌ను కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాసనసభ సమావేశాలు ముగిశాక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు సీఎం తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు, ఉపాధ్యాయ సంఘాల నేతలు, సంబంధిత అధికారులతో నిర్వహించబోయే ఈ సమావేశంలో ప్రభుత్వ పరిధిలో



ఉన్న వాటిని పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు. మూసీనది సమస్యలతో పాటు పాత నగరంలో మెట్రో విస్తరణ, మైనార్టీల సంక్షేమం తదితర అంశాలను చర్చించేందుకు ఎంఐఎం సభ్యులు, హైదరాబాద్‌లోని ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. అసెంబ్లీ వద్ద ఉన్న ముళ్ల కంచెలను తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులు దేశపతి శ్రీనివాస్ చేసిన విజ్ఞప్తిపై సీఎం స్పందిస్తూ, ఆ అంశం ప్రభుత్వ పరిధిలో ఉండబోదని స్పష్టం చేశారు. దీనిపై ఒక నిర్ణయం తీసుకునేందుకు శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మెన్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

ఎంఐఎంను మోసం చేసిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత స్నేహంలో పడొద్దనీ చెబుతూనే ఉన్నామని ఎంఐఎంను ఉద్దేశించి రేవంత్ వ్యాఖ్యానించారు. లబ్దిదారులకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అయ్యాయని ఎంఐఎం ఎమ్మెల్సీ బేగ్ చెప్పగా, రేవంత్ స్పందిస్తూ తాము మొదట్నుంచి బీఆర్ఎస్ తో దోస్తానా చేస్తే మోసం చేస్తుందని ఎంఐఎంకు చెబుతూనే ఉన్నామన్నారు. చివరకు అదే జరిగిందనీ, మోసం చేసే వాళ్లే బౌన్స్ అయ్యే చెక్కులిస్తారని తెలిపారు.

తెలంగాణ ప్రజలు నిర్బంధం పెరిగినప్పుడల్లా స్వేచ్ఛ కోసం పోరాడారని రేవంత్ గుర్తుచేశారు. నైజాం రాచరికానికి వ్యతిరేకంగా ఎర్రజెండా నీడన సాగిన పోరాటం చేశారని తెలిపారు. 1969లో తొలి దశ తెలంగాణ ఉద్యమం కొన్ని హక్కులను సాధించుకోగలిగిందని తెలిపారు. ఉమ్మడి పాలనలో సమాన అభివృద్ధి లేక జరిగిన మలి దశ పోరాటం, కీర్తిశేషులు జైపాల్ రెడ్డి వ్యూహంతో పలు రకాల ఆటంకాల మధ్య తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. 2004లో స్వరాష్ట్ర హామీ ఇచ్చిన సోనియాగాంధీ 2014లో ఆ మాట మేరకు తెలంగాణ ఇచ్చారన్నారు. రాష్ట్రం వచ్చి పదేండ్లు గడిచినా నీళ్లు, నియామకాలు, నిధుల్లో అదే వివక్ష కొనసాగుతుందనే భావన ప్రజల్లో ఉండిపోయిందని తెలిపారు. ఆ నిర్బంధం లేకుండా ఆరు గ్యారంటీలతో పాటు ప్రజాస్వామిక పాలన అందిస్తామనే హామీలతో ప్రజలకు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. గతంలో బీఆర్ఎస్‌కు, ప్రజలకు మధ్య సంబంధం తెగిందని తెలిపారు. కులసంఘాలు, పౌర హక్కుల సంఘాలు స్వేచ్ఛాయుతంగా నిరసన తెలుపుకోవచ్చని తెలిపారు. ప్రగతిభవన్ ముళ్ల కంచెలను బద్దలు కొట్టామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాధీశులు.. సమైక్య పాలకులను ఆదర్శంగా తీసుకున్నారేమో%ా% వారు వేసిన కంచెలను అలాగే కొనసాగించారని ఎద్దేవా చేశారు.

# మైనర్‌పై అత్యాచారం కేసులో యుపి బిజెపి ఎమ్మెల్యేకు 25 ఏళ్ల జైలు

**లక్నో - ప్రభాత సూర్యుడు:** మైనర్‌పై అత్యాచారం కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే రాందులార్ గోండ్‌కు జిల్లా అదనపు సెషన్స్ కోర్టు 25 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధించింది. జరిమానాను బాధితురాలికి అందజేయాలని సోనెభద్ర అదనపు సెషన్స్ కోర్టు ఆదేశించింది. ఈ నెల 12న ఆయనను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం శుక్రవారం శిక్షలు ఖరారు చేసింది. దీంతో, ఆయన శాసన సభ సభ్యత్వం కూడా ఊడిపోతుంది. ప్రస్తుత బిజెపి ఎమ్మెల్యే, అప్పటి గ్రామ సర్పంచ్ భర్త రాందులార్ గోండ్ తనపై ఏడాదిగా లైంగిక దాడులకు పాల్పడినట్లు 15 ఏళ్ల బాలిక తొమ్మిదేళ్ల కిందట ఫిర్యాదు చేసింది. బాధితురాలి సోదరుడి ఫిర్యాదుతో 2014 నవంబర్ 4న రాందులార పై ఐపిసితోపాటు పోక్సో చట్టం సెక్షన్ల కింద పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. 2018లో బిజెపిలో చేరిన రాందులార్



2022లో దుద్ది నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఈ కేసుపై విచారణ ముగించిన కోర్టు ఎమ్మెల్యే రాందులార్‌ను దోషిగా నిర్ధారించింది.

సంపాదకీయం

## ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తున్న అవినీతి



ప్రపంచంలో తీవ్రమైన సమస్యల్లో అవినీతి ప్రధానమైంది. అవినీతి కనిపించని సమాజం లేదు. అవినీతి రహిత దేశం కరువు. నైతికత నలిగిపోతున్నది. నీతి నీరుగారిపోతున్నది. పారదర్శకత పలుచబడుతున్నది. మానవీయత మంటగలుస్తున్నది. అక్రమార్కులు పేట్రేగిపో తున్నారు. లంచగొండితనం రాజ్యమేలుతున్నది. ఆకలి కన్నా తీవ్రమైన సమస్యగా అవినీతి నిలబడివున్నది. లంచం ఇవ్వనిదే ఫైలు కదలనంటున్నది. ఆమ్యామ్యాల మేతతో అక్రమార్కులు బలిసిపోతున్నారు. అక్రమార్జనలే నవ్య నాగరికత అవుతున్నది. అధికారం అవినీతికి రాచబాట అయింది. కీచక రాజకీయ నాయకుల ఆదేశాలే అలిఖిత చట్టాలు అయ్యాయి. నీతిమంతుడు చేతకాని వాడుగా పరిగణించబడుతున్నాడు. అవినీతి, లంచగొండితనం అనేవి సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలుగా అవతరించాయి. అవినీతి రహిత సమాజ స్థాపనకు పూనుకోవడం, మూలాలను అన్వేషించడం, అక్రమార్కులను శిక్షించడం, చట్టాలను రూపొందించి కఠినంగా అమలుపరచడం లాంటి పలు అంశాలను చర్చించే ఐరాస వేదికగా అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినాన్ని ప్రతి ఏటా పాటించుట ఆనవాయితీగా మారింది.ఐరాస గణాంకాల ప్రకారం ప్రతి ఏటా 1 ట్రిలియన్ డాలర్లు అవినీతిపరుల జేబులో చేరుతున్నది. 2.6 ట్రిలియన్ డాలర్లు అక్రమ మార్గంలో తరలిపోతున్నది. ప్రపంచ జిడిపిలో 5 శాతం వరకు అవినీతిపరుల చేతులు మారుతున్నది. మానవాళి సమగ్రాభివృద్ధికి ప్రధాన అవరోధంగా నిలుస్తున్న అవినీతి అంతానికి ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, బాధ్యతగల పౌరులు, ప్రైవేట్ సంస్థలు తమ వంతు చేయూతను ఇవ్వాలి. అవినీతి పెరిగితే పేదరికం, అశాంతి, హింస, ఆర్థిక మందగమనం, నేర ప్రవృత్తి, ఆకలి చావులు, ఆర్థిక అసమానతలు రాజ్యమేలుతాయని చరిత్ర బోధిస్తున్నది. నేర చరితులే నవ నాయకులుగా అవతారమెత్తుతున్నారు.అవినీతితో ప్రజాస్వామ్యం పరిహసించబడడం, ప్రభుత్వాలు అస్థిరత్వం పాలు కావడం, దేశ ప్రగతి తిరోగమన దిశగా కదలడం జరుగుతాయి. చట్టాల లొసుగుల్ని గమనించడం, రంధ్రాన్వేషణ చేయడం, అధికారంతో రక్షణ పొందడం, పౌరుల అవసరాలను అలుసుగా తీసుకోవడం, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, లంచం తీసుకోవడం, భావ కాలుష్యం లాంటివి. అవినీతి దురాచారాలుగానే పరిగణించబడతాయి. అవినీతి, అధికార దుర్వినియోగాలు వ్యక్తి స్వేచ్ఛ, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు, మానవ హక్కులు, సామాజిక న్యాయం, ప్రభుత్వ పాలన, సమాజ భవిష్యత్తులకు విఘాతంగా మారుతున్నాయి.ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలువడానికి కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్ (సిపిఐ) సూచిక ద్వారా నిర్ణయించి పోలుస్తారు. సిపిఐ 100 వున్న దేశాన్ని అవినీతి రహిత దేశంగా, 0 ఉన్న దేశాన్ని అత్యంత అవినీతి కలిగిన దేశంగా వర్గీకరిస్తారు. సిపిఐ వివరాల ప్రకారం డెన్మార్క్ (సిపిఐ 88), న్యూజీలాండ్ (88), ఫిన్‌లాండ్ (88), సింగపూర్ (85), స్వీడెన్ (85), నార్వే (85), స్విస్ (84), నెదర్‌లాండ్ (82), జర్మనీ (80)లు అవినీతి అతి తక్కువగా వున్న దేశాలుగా తొలి 10 స్థానాలను దక్కించుకున్నాయి. అవినీతి అధికంగా ఉన్న దేశాలుగా ఇండియా (40), శ్రీలంక (37), నేపాల్ (33), పాకిస్థాన్ (28)లతో పాటు అత్యంత అవినీతి కలిగిన దేశాలుగా దక్షిణ సూడాన్ (సిపిఐ 11), సిరియా (13), సొమాలియా (13), వెనుజులా (14), నార్త్ కొరియా (16), అఫ్ఘానిస్థాన్ (16), లిబియా (17) దేశాలు జాబితాలో చివరన వున్నాయి. మె?త్రం 180 ప్రపంచ దేశాల జాబితాలో సిపిఐ జాబితాలో ఇండియాకు 85వ స్థానం లభించింది.అవినీతి, లంచగొండితనం అధికంగా వ్యాపించిన భారతంలో నీతివంతమైన సమాజం మాయమైపోయింది.

దేశ ప్రగతి నిరోధకంగా అవినీతి చెదలు నిలుస్తున్నది. దేశం ఎదుర్కొంటున్న అధిక జనాభా, నిరుద్యోగం, అవిద్య, వాతావరణ కాలుష్యం, పేదరికం లాంటి సమస్యలకు అవినీతి కారణం అవుతున్నది. పోలీసు, రెవెన్యూ శాఖల్లో అవినీతి అనకొండలు బుసకొడుతున్నాయి. ప్రభుత్వ పథకాలు బడుగులకు చేరే సరికి సన్నబడుతున్నాయి. అక్రమార్కులను పట్టుకోవడం, లంచాల ఎర చూపి బయటపడడం సర్వసాధారణం అయింది. అవినీతి వ్యతిరేక చట్టాలు మూలనపడి మూలుగుతున్నాయి. అధికారి నుంచి బంట్రోతు వరకు, వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రి వరకు అందరికీ అవినీతి మరకలు అంటుతూనే ఉన్నాయి. చేతులు తడపందే ఫైలు కదలనంటోంది. తూకంలో మోసాలు, నకిలీ సామాన్లు, పన్ను ఎగవేతలు, కల్తీ లీలలు, ఆన్‌లైన్ మోసాలు లాంటివి సామాజిక ఆరోగ్యానికి పట్టిన తెగులుగా అవతరించాయి.నేర చరిత్రలే రాజకీయ నాయకుల అర్హతలు అయ్యాయి. భారత పార్లమెంటులో 50% వరకు ఎంపిలు నేరఆరోపణలు కలిగి వున్నారని, 40 మంది ఎన్నికైన రాజ్యసభ సభ్యులు నేరారోపణలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తున్నది. దేశ వ్యాప్తంగా ఎంఎల్ఎలు 4,442 కేసులను ఎదుర్కొంటున్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఏకమవుతూ పోరు బాట పడదాం. నైతికత, పారదర్శకత, దేశభక్తి, చట్టాల పట్ల గౌరవం, జవాబుదారీతనం, అంకిత భావం పెరగాలి. నీతివంతమైన భారత నిర్మాణానికి మనందరం పూనుకుందాం, అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతిన బూనుదాం.

### అక్రమం పేరిట నిర్మాణాల కూల్చివేత

# లబోదిబోమంటున్న బాధితులు

- సుమారు 200కి పైగా నిర్మాణాలు నేలమట్టం
- కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు : ఆర్డీవో

జగద్గిరిగుట్ట- ప్రభాత సూర్యుడు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండల గాజుల రామారం డివిజన్ పరిధిలో ప్రభుత్వ స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ ఉన్నతాధికారులు శనివారం కూల్చేశారు. కబ్జాదారుల చేతుల్లో మోసపోయి.. కష్టార్జితంతో కొన్న పేదలు లబోదిబోమంటున్నారు. ఇండ్లను కూల్చేస్తే తమకు చావే దిక్కని బాధితులు జేసీబీలకు అడ్డంగా నిలబడి ఆందోళన చేశారు. కిరోసిన్ పోసుకునేందుకు యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. వివరాలిలా ఉన్నాయి.. కుత్బుల్లాపూర్ మండలం కైసర్ నగర్, దేవేందర్ నగర్ ప్రాంతాల్లో రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 307, 342, 329, 307 (ఎస్.ఎఫ్.సి)లో వందల ఇండ్లు ఉన్నాయి. అవి అక్రమ కట్టడాలంటూ అధికారులు జేసీబీలతో కూల్చేశారు. ఉదయం నుంచే ఆయా ప్రాంతాల్లో జగద్గిరిగుట్ట పోలీసులు, సీఆర్పీఎఫ్ పోలీసుల బందోబస్తు మధ్యన కూల్చివేతలకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఆర్డీఓ శ్యామ్‌ప్రకాశ్ గుప్తా మాట్లాడుతూ.. కొద్ది రోజులుగా కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని గాజులరామారం శివారు ప్రాంతాల్లో అనేక అక్రమాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు రావడంతో.. పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీసుల బందోబస్తు నడుమ సుమారు 200 నిర్మాణాలను కూల్చేశామని, మిగతా వాటిని కూడా పూర్తిగా రెండు మూడ్రోజుల్లో కూల్చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల్లో చిన్న చిన్న గదులు నిర్మించి పేదలకు విక్రయిస్తున్న కబ్జాదారులపై కేసులు పెడుతున్నామని, పీడీ యాక్టులు నమోదు చేయాలని పోలీసులకు చెప్పామన్నారు. ఇలాంటి అక్రమ కట్టడాల మధ్య కరెంట్ మీటర్లు, స్తంభాలు మంజూరు చేసిన విద్యుత్ అధికారులను ఫోన్‌లో సంప్రదించే ప్రయత్నం చేయగా, ఎవరూ స్పందించట్లేదని, వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ భూములను గుర్తించి కంచె ఏర్పాటు చేస్తామని ఆర్డీవో తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రెహమాన్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

**బాధితుల గగ్గోలు**

గాజులరామారంలో ప్రభుత్వ స్థలంలో కొందరు గదులు నిర్మించి పేదలకు అమ్మినట్టు తెలుస్తోంది. వాటిని అధికారులు కూల్చేయడంతో కొన్న పేదలు లబోదిబోమన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు అక్కడికి రావడంతో నిర్మాణదారులు రోదించారు. తమకు చావే దిక్కు అంటూ కొంతమంది పేదలు గుండెలు బాదుకున్నారు. అప్పు సప్పు చేసి బంగారం, నగలు అమ్మి రూ. లక్షలు పోసి స్థలాలను కొన్నామని, తాము మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. జేసీబీ ముందు ఆందోళన చేస్తున్న క్రమంలో అధికారులకు, బాధితులకు వాగ్వివాదం జరిగింది. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ క్రమంలో కొందరు తమ ఇండ్ల కూల్చేస్తే చచ్చిపోతామంటూ కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకునేందుకు ప్రయత్నించారు. వెంటనే అక్కడున్న వారు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. పేద ప్రజలను మోసం చేస్తున్న భూకబ్జాదారులపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు.

# నాగ్‌పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఆరుగురు మృతి



**నాగ్‌పూర్ - ప్రభాత సూర్యుడు :** నాగ్‌పూర్‌లోని కటోల్ తాలూకాలో శుక్రవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మొత్తం ఆరుగురు మృతి చెందగా మరో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్‌లోని కటోల్ తాలూకా మెంధేపత్తర్ బజార్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ చిఖాలే కుమార్తె వివాహం నాగ్‌పూర్‌లో జరిగింది. పెళ్లి అనంతరం ఇంటికి పయనమైన వారి కారును అతి వేగంగా వచ్చిన ట్రక్కు బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో అక్కడిక్కడే ఆరుగురు మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వ్యక్తిని నాగ్‌పూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారు. అజయ్ దశరథ్ చిఖాలే (45), విఠల్ దిగంబర్ తోటే (45), సుధాకర్ రామచంద్ర మాన్కర్ (42), రమేష్ ఓంకార్ హౌలాండే (48), మయూర్ మోరేశ్వర్ ఇంగ్లే (26), వైభవ్ సాహెబ్రావ్ చిఖాలే (32) ఇందులో మరణించారు. పెళ్లి అనంతరం ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భారత మహిళల రికార్డు

## ఇంగ్లండ్‌తో ఏకైక టెస్టులో 347 పరుగుల తేడాతో గెలుపు

ముంబయి - ప్రభాత సూర్యుడు




ఇంగ్లండ్‌తో జరిగిన ఏకైక టెస్టులో భారత మహిళల జట్టు 347 పరుగుల భారీ తేడాతో గెలిచి రికార్డు నెలకొల్పింది. మహిళల క్రికెట్ టెస్ట్ చరిత్రలో ఓ జట్టు ఇన్ని పరుగుల తేడాతో గెలుపొందడం ఇదే ప్రథమం. ఓవర్ నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 186పరుగులతో శనివారం రెండో ఇన్నింగ్స్‌కొనసాగించిన భారత్.. అదే స్కోర్ వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. దీంతో 479పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 131పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 136 పరుగులకే ఆలౌట్ కాగా.. భారతజట్టు తొలి ఇన్నింగ్స్‌లో 438పరుగుల భారీ స్కోర్ చేసిన సంగతి తెలిసిందే. దీప్తిశర్మ మరోసారి సత్తా చాటి 4 వికెట్లు తీయగా, పేసర్ పూజా వస్త్రాకర్ 3, రాజేశ్వరి గైక్వాడ్ 2, రేణుకా సింగ్ 1 వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ జట్టులో కెప్టెన్ హీదర్ నైట్ అత్యధికంగా 21 పరుగులు చేసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దీప్తి శర్మకు లభించింది.

మహిళల టెస్ట్ క్రికెట్ చరిత్రలో రికార్డు విజయాలు..347 : భారత్ (ఇంగ్లండ్‌పై), ముంబయి
-2023309 : శ్రీలంక (పాకిస్తాన్‌పై), కొలంబో
-1998188 : న్యూజిలాండ్ (దక్షిణాఫ్రికాపై), దర్బన్
-1972186 : ఆస్ట్రేలియా (ఇంగ్లండ్‌పై), ఆడిలైడ్
-1949185 : ఇంగ్లండ్ (న్యూజిలాండ్‌పై), అక్లాండ్
-1949స్కోర్‌బోర్డు భారత్ మహిళల తొలి ఇన్నింగ్స్ : 428

ఇంగ్లండ్ మహిళల తొలి ఇన్నింగ్స్: 136

భారత్ మహిళల రెండో ఇన్నింగ్స్: 186/6

ఇంగ్లండ్ మహిళల రెండో ఇన్నింగ్స్: డంక్లే (సి)హర్లిన్ డియోల్ (బి)పూజ వస్త్రాకర్ 15, బ్యూమౌంట్ (బి)రేణుక సింగ్ 17, హీథర్ నైట్ (సి)యాస్టికా భాటియా (బి)పూజ వస్త్రాకర్ 21, స్కీవర్ బ్రంట్ (బి)పూజ వస్త్రాకర్ 0, డానిల్లే వాట్ (సి)స్నే రాణా (బి)దీప్తి శర్మ 12, అమీ జోన్స్ (సి)షెఫాలీ వర్మ (బి)దీప్తి శర్మ 5, సోఫియా ఎక్లేస్టోన్ (బి)గైక్వాడ్ 10, ఛార్లెట్ డీన్ (నాటౌట్) 20, క్రాస్ (బి)దీప్తి శర్మ 16, లారెన్ ఫిల్లెర్ (బి)దీప్తి శర్మ 0, లారెన్ బెల్ (సి)రోడ్రిగ్స్ (బి)గైక్వాడ్ 8, అదనం 7. (27.3ఓవర్లలో ఆలౌట్) 131పరుగులు.

వికెట్ల పతనం: 1/27, 2/37, 3/37, 4/68, 5/68, 6/83, 7/83, 8/108, 9/108, 10/131 బౌలింగ్: రేణుక సింగ్ 6-1-30-1, స్నే రాణా 4-0-19-0, పూజ వస్త్రాకర్ 4-1-23-3, దీప్తి శర్మ 8-2-32.

## గౌరెల్లి లో అక్రమ కట్టడాల కూల్చివేత

**బీఎస్పీ నాయకుల ఫిర్యాదుతో స్పందించిన రెవెన్యూ అధికారులు**



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదుతో స్పందించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హెూలీ కేరి ఆదేశాలతో అబ్దుల్లాపూర్ మెట్ మండల రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాలను కూల్చి వేశారు. గౌరెల్లి గ్రామ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 206,238లో జీవో 59 అడ్డం పెట్టుకొని కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే కాకుండా, అక్రమ నిర్మాణాలు చేపట్టారు. దీనిపై బీఎస్పీ నాయకులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు గ్యార మల్లేష్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ అధికారులు శనివారం అక్రమ కట్టడాలను జెసిబిలతో కూల్చేశారు. అక్రమంగా ప్రభుత్వ భూములో నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహసిల్దార్ రవీందర్ దత్తు ఈ సందర్భంగా హెచ్చరించారు.


## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలేల విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో రావి నారాయణరెడ్డి కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలేల విగ్రహాల ప్రతిష్టాపనకు భూమి పూజ శనివారం సిపిఐ నాయకులు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ.. కౌన్సిలర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో విగ్రహాల ఏర్పాటుకు హర్షం వ్యక్తం చేశారు. మహాత్ముల విగ్రహాల ఏర్పాటు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు నూతన కమిటీ సభ్యులుగా కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, చిర్రా శేఖర్, చిలుకూరి పుల్లయ్య, దిగోజు వేణుగోపాల్ చారి, దాసరి ప్రసాద్, నవనీత, నిరంజన్, యాదగిరి, దేవమ్మ, వెంకటయ్య, మధు, వినోద్, రాఘవేంద్ర లను నియమించారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో భక్తి భావాన్ని కలిగి ఉండాలి

**- టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి**
**-ఘనంగా జరిగిన 18 మెట్ల అయ్యప్ప మహా పడిపూజ**
**-గణపతి పూజ, నవగ్రహా, హెూమాలు**



**ఆదిభట్ల- ప్రభాత సూర్యుడు :** ఆదిభట్ల మున్సిపాలిటీ మమ్మరాజు గూడెంలో రామ్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గురు స్వామి నిర్వహించిన అయ్యప్ప 18 మెట్ల మహా పడిపూజను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజ , నవగ్రహ హెూమాలు, ధర్మశాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప పూజలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో ,భక్తి భావాలతో నిష్టతతో ఉండాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తదనంతరం మర్రి నిరంజన్ రెడ్డిని స్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్ల యూనియన్ జేపీసీ ఆధ్వర్యంలో...

# రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేత

**- ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల వారికి అందేలా చూడాలి - జేపీసీ ఛైర్మన్ మడుపు వేణుగోపాలరావు**



ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు రెవెన్యూ పత్రాన్ని అందజేస్తున్న ఆటో యూనియన్ నాయకులు



మంచాల మండలం రెవిన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేస్తున్న యూనియన్ నాయకులు



యాచారం మండలం రెవిన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆటో యూనియన్ జేపీసీ నాయకులు

**ఇబ్రహీంపట్నం/యాచారం/మంచాల-ప్రభాత సూర్యుడు** నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్ల గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా కృషి చేయాలని ఆటో డ్రైవర్ల యూనియన్ జేపీసీ చైర్మన్ మడుపు వేణుగోపాల రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు వేరువేరుగా ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం మండలాల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జేపీసీ చైర్మన్ మడుపు వేణుగోపాలరావు మాట్లాడుతూ.. ప్రభుత్వము నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు అందేలా చూసి, ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం అండగా నిలబడాలని కోరారు. కొన్ని అనాలోచిత ప్రభుత్వ నిర్ణయాల వల్ల ప్రభుత్వం లక్షల మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి తాము వ్యతిరేకం కాదని, కానీ ఈ పథకం వల్ల లక్షలాదిమంది ఆటో కార్మికులు గిరాకీలు లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నెలకు 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని , రైతుబంధు అందించినట్టే ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ ఫిట్నెస్, పర్మిట్లను ప్రభుత్వమే అందించి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీని ప్రభుత్వాన్ని నడుపుతున్నట్టే ఆటో కార్మికుల ఉపాధి కొరకు ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, పావుల వడ్డీకే రుణాలు ఇవ్వాలని, ఆటో కార్పొరేషన్ ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి ఉచితంగా లైసెన్సులు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ యొక్క డిమాండ్లను ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్నికి శ్రీకారం చుడతామని, అవసరమైతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆటోమేన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బంగారు తెలంగాణ ఆటో అసోసియేషన్, పోల్కంపల్లి రూట్ ఆటో అసోసియేషన్, మాల్ టు ఇబ్రహీంపట్నం టాటా అసోసియేషన్, టాటా మ్యాజిక్ ఎల్బీనగర్ రూట్ ఆటో అసోసియేషన్, సరళ మైసమ్మ ఆటో యూనియన్, మణికంఠ ఆటో యూనియన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆటో యూనియన్ నాయకులు జంగయ్య ,రామచంద్ర ,అశోక్ ,రాములు ,భాస్కర్, కిషన్ ,శ్రీనివాస్ ,జంగయ్య ,కృష్ణ, యాదయ్య ,సద్గుణ తో పాటు పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాభవన్ వినియోగం ఇలా...



**హైదరాబాద్- ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రెండో ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్రెడ్డి వారం క్రితం ప్రమాణం చేశారు. అదే రోజు ప్రగతి భవన్ కంచెను బద్దలు కొట్టించారు. ఎల్బీ స్టేడియం వేదికగా ప్రమాణం చేసిన తర్వాత ప్రగతి భవన్ పేరును ప్రజాభవన్గా మారుస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై అందరికీ ఇందులోకి అనుమతి ఉంటుందని తెలిపారు. ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ప్రకటించారు. చెప్పినట్లుగానే డిసెంబర్ 8న ప్రజాదర్బార్ నిర్వహించారు. సీఎం రేవంత్ స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.వారం తిరిగింది.. ప్రజాభవన్ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజాభవన్ను ఇకపై ప్రజల కోసమే వినియోగిస్తారని అంతా భావించారు. కానీ, డిప్యూటీ సీఎం అధికారిక నివాసంగా ప్రకటించారు. దీంతో అంతా అవాక్కయ్యారు. కొందరైతే సీఎం రేవంత్పై విమర్శలు మొదలు పెట్టారు. ప్రజాభవన్ అని చెప్పి భట్టికి ఎలా కేటాయిస్తారు? అని ప్రశ్నిస్తున్నారు.అయితే.. సీఎంను విమర్శిస్తున్నవారు.. భట్టికి కేటాయించడాన్ని తప్పు పడుతున్నవారు మర్చిపోతున్న విషయం ఏమంటే.. ప్రజాభవన్ పేరుతో ఉన్న ప్రాంగణంలో మొత్తం నాలుగు భవనాలు ఉన్నాయన్నది. అందులో ముఖ్యమంత్రి కేసీఆర్ నివసించిన భవనంతోపాటు.. మరో నాలుగు ఉన్నాయి. వీటిల్లో ఒకదాన్ని ఇప్పటికే ప్రజావాణి కోసం వినియోగిస్తున్నారు. మరో భవనాన్ని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటాయించారు. మిగిలిన మూడు భవనాల్లో ఒక భవనాన్ని సీఎం క్యాంపు కార్యాలయంగా.. రెండో దాన్ని ఎవరికైనా మంత్రికి కానీ.. లేదంటే రాష్ట్రానికి వచ్చే అతిథులకు వినియోగించుకోవటానికి కేటాయించనున్నారు. ఇందులోనే దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ నివాసం ఉండేవారు. మూడో భవనంలో ఎస్సీ.. ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.ప్రజాభవన్లోని ఐదు భవనాలు.. ఐదుగురికి కేటయించటం చూస్తే.. ఉన్న వనరుల్ని పూర్తిగా వినియోగించే తీరును సీఎం రేవంత్ ప్రదర్శించారని చెప్పాలి. అంతేకాదు.. ఈ మొత్తం భవనాల సముదాయాన్ని గతంలో ముఖ్యమంత్రి నివాసంగా ఉండేది. ఇప్పుడు అర్థమైందా? రేవంత్ తీసుకున్న నిర్ణయంలోని అసలు మర్మం. ప్రజావాణికి ఎలాంటి ఆటకం ఉండదు. పైగా పక్కనే డిప్యూటీ సీఎం ఇళ్లు ఉండడంతో ప్రజావాణికి వచ్చే అర్జీలు త్వరగా పరిష్కారం అయ్యే అవకాశం కూడా ఉంటుంది.

**లోపల ఇంద్రభవనమే**

ఎన్నికలకు ముందు టీపీసీసీ చీఫ్ రేవంత్రెడ్డి తాము అధికారంలోకి వస్తే ప్రగతి భవన్ గేట్లు బద్ధలు కొడతామని ప్రకటించారు. అన్నట్లుగానే అధికారంలోకి వచ్చి.. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజే ప్రగతిభవన్ ముందు ఏర్పాటు చేసిన భారీ ఇనుప కంచెలు, ముళ్ల కంచెలను తొలగించారు. ఇప్పుడు ప్రజతి భవన్ను ప్రజాభవన్గా మార్చారు. ప్రమాణం చేసిన మరుసటి రోజే అందులో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రస్తుతం వారంలో రెండుసార్లు(మంగళ, శుక్రవారాల్లో) ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజాదర్బార్ పేరును ప్రజావాణిగా కూడా మార్చారు.ప్రజాభవన్లో నిర్వహిస్తున్న ప్రజావాణికి సమస్యలు చెప్పుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు భారీగా తరలి వస్తున్నారు. ఎక్కువగా భూ సమస్యలు, కబ్జాలు, దౌర్జన్యాలపై ఫిర్యాదులు చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సాగించిన అరాచకాలపై ఫిర్యాదలు ఇస్తున్నారు. ఇదే సమయంలో కళ్లు చెదిరే రీతిలో కేసీఆర్ నిర్మించుకున్న ప్రజాభవన్ను చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇదంతా తమ సొమ్ముతో కట్టుటకుని రాజభోగాలు అనుభవించారని, తమకు మాత్రం ఇందులో అనుమతి లేకుండా చేశారని చర్చించుకుంటున్నారు. రేవంత్ రాకతో ప్రగతిభవన్లో అడుగు పెట్టే అవకాశం వచ్చిందంటున్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు కూడా చాలా మంది ప్రగతి భవన్లోకి అడుగు పెట్టలేదు. ఇప్పుడు ఇలాంటి వారు కూడా ప్రగతి భవన్కు వచ్చి చూసి వెళ్లొచ్చని కాంగ్రెస్ నేతుల ఆహ్వానిస్తున్నారు. ప్రగతి భవన్ను ఎలా గడీగా మార్చారో వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు.తాజాగా ప్రజాభవన్ గురించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాజమహల్కు ఏమాత్రం తీసిపోకుండా కేసీఆర్ ఈ భవనాన్ని ఇష్టంగా నిర్మిచంకున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలో రాజ దర్పం తొణికిసలాడేలా కాస్ట్ లీ ఫర్నిచర్ తో సుందరమైన గదులు కనిపిస్తున్నాయి. విశాలమైన హాల్, అతిపెద్ద డైనింగ్ ఏరియా, ఖరీదైన సోఫాలు, మిరిమిట్లు గొలిపే లైటింగ్ తో ప్రజా భవన్ ఇంద్ర భవనాన్ని తలపిస్తోందని ఈ వీడియోలను చూసిన ప్రతి ఒక్కరు కామెంట్ చేస్తున్నారు. కేసీఆర్ తాను నివసించడం కోసం ఇంత ఖరీదైన భవనాన్ని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకున్నారని, ఇదంతా ప్రజల సొమ్మే గా అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## ఆటో నడవదు.. పూట గడవదు

**నిజాంపేట- ప్రభాత సూర్యుడు :** ఆటో నడపదు పూట గడవదు కుటుంబాన్ని పోషించేది ఎట్లా అంటూ మండల పరిధిలోని ఆటో కార్మికులు తమ ఆవేదన వెలిబుచ్చారు శనివారం రామాయంపేట రెవెన్యూ డివిజన్లో తలపెట్టిన ఆటో కార్మికుల సమ్మెకు నిజాంపేట మండల కేంద్రం నుంచి ఆటో యూనియన్ల కార్మికులు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడంతో మహిళలు ఆటోలలో ఎవరు రావడం లేదన్నారు. తమ కుటుంబాలను ఎలా పోషించు కోవాలో అర్థం కావడం లేదన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు కష్టపడి ఆటోలను నడిపించుకుంటేనే తమ పొట్ట గడుస్తుందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం మంచి సౌకర్యమైనప్పటికీ, తమ ఆటోలు నడిచేది ఎట్లా, ఆటోలు నడిస్తేనే తమ కుటుంబాలను బతికించుకుంటామన్నారు. లేకుంటే ప్రభుత్వం ఆటో కార్మికులకు ఉపాధి కల్పించాలని, లేనియెడల ఆటో కార్మికులకు నెలనెలా పింఛను మంజూరు చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ పాషా, జాల పోచయ్య, అయ్యవారు సాయికిరణ్, గౌస్ పాషా, పంజా బాలరాజ్, ఎండి బాబు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215